నమస్తే తెలంగాణ
జోగులాంబ గద్వాల వనపర్తి
5 | మహబూబ్‌నగర్, శుక్రవారం 10 జనవరి 2025 | JOGULAMBA GADWAL WANAPARTHY

తిరుమల ఘటన దురదృష్టకరం

- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- మృతుల కుటుంబాలకు సానుభూతి

పాల మూరు, జనవరి 9: తిరుమల వేంక టేశ్వర స్వామి ఆలయంలో చోటుచేసుకున్న ఘటన దుర దృష్టకరమని.. భవిష్య త్‌లో ఇలాంటి ఘటనలు జర గకుండా చూడాలని మాజీ మంత్రి శ్రీనివా స్‌గౌడ్ పే ర్కొన్నారు. గురువారం ఆయన హైదరాబా డ్‌లోని తెలంగాణ భవ న్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భ క్తులకు తెలంగాణలో టికెట్ కౌంటర్‌లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవి ధంగా అక్కడి లోపా లను పరి శీలించుకోవాలన్నారు. తెలంగాణ, తమిళ నాడు, ఏపీ భక్తులకు తగిన సౌకర్యాలు, ఏర్పాట్లు చే యాలని కోరారు. ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయ డంతో తొక్కిసలాటలు జర గకుండా అరికట్టవచ్చ న్నారు. భక్తులందరికీ సమాన దర్శనం కల్పిం చాల న్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు అధిక వస్తారని ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవి ధంగా గాయాల పా లైన భక్తులకు చికిత్స అందిం చాలని, లేక పోతే వారిని హైదరా బాడ్‌కు పంపాలన్నారు.

మహబూబ్‌నగర్‌లో మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

షరతుల్లేకుండా రైతుభరోసా

సబ్‌స్టేషన్ భవనాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

- 26నుంచి పంటపెట్టుబడి సాయం
- కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రారంభిస్తాం
- పాలమూరును అన్నపూర్ణగా మారుస్తాం
- డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

వనపర్తి టౌన్, జవనరి 9: కొండలు, గుట్టలు, రాళ్లు, రప్పలకు రైతుభరోసా ఇవ్వబోమని, వ్యవసాయ యోగ్య మైన భూములకు షర తల్లేకుండా రైతుభరోసాను ఇవ్వ నున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొ న్నారు. వనపర్తి నియోజకవర్గంలో ఏడు 33/11 సబ్‌స్టే షన్‌లకు భూమిపూజ, నిర్మాణం పూర్త యిన రెండు సబ్‌స్టే షన్‌లను డిప్యూటీ సీఎం గురువారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతుభరోసా ఎవరెవరికీ ఇవ్వాలన్న దానిపై సమీక్షలు జరిపి రైతుల అభిష్టం మేరకు సాగుభూ ములకు రైతు పెట్టబడి ఇవ్వాలని నిర్ణయించామ న్నారు. అందుకు అవసరమయ్యే రూ.8,400 కోట్లు జన వరి 26న ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. పాల మూరు జిల్లాలో పెండిం గ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తిచేసి సస్యశామలం చేస్తామని చెప్పారు. 20వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్ వాడకాన్ని తగ్గించి గ్రీన్ ఎనర్జీ కింద కొత్త పథకాన్ని తీసుకురానున్నట్లు, మిగులు కరెంట్‌ను ఇతర రాష్ట్రాలకు ఇచ్చేలా చూస్తామన్నారు. రాబోయే రెండు, మూడేండ్లలో ఉమ్మడి పాలమూరు జిల్లాల్లో పెండింగ్ ప్రా జెక్టులను పూర్తిచేస్తామన్నారు. పాలమూరును అన్నపూ ర్ణగా మార్చే బాధ్యత ప్రజాప్రభుత్వానిదన్నారు.రూ.2ల క్షలలోపు రుణమాఫీ కానీ రైతులుంటే వివరాలు వెల్లడిస్తే పూర్తిచేస్తామని చెప్పారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేసేం దుకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అంతకు ముందు వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయ సమీపంలో నూతనంగా నిర్మించనున్న 7 సబ్ స్టేషన్లకు వర్చువల్ పద్ధతిలో భూమిపూజ చేశారు. కార్య క్రమంలో పర్యా టక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణా ళి కా సంఘం ఉపా ధ్యక్షుడ చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, ఎంపీ మల్లు రవి, జిల్లా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర క్రీడల చైర్మన్ శివా సేనారెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ చైర్మన్ కొత్వాల్ తదితరులు ఉన్నారు.

పంటలెండుతున్నాయ్.. సాగునీరు ఎక్కడ?

అలంపూర్ చౌరస్తా, జనవరి 9: ఆరుగాలం పండిం చిన పంటలు ఎండుతున్నా.. సాగునీరు విడుదల చేయకుండా ప్రజాపాలన ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్డీఎస్ కాల్వకు సాగునీరు పారక మిర్చి, కంది, మొక్కజొన్న, ఇతర పంటలు ఎండుమొహం పడుతు న్నాయి. పంటలు చేతికొచ్చే సమ యంలో సాగునీరు విడుదల చేయక పో వడం ఏంటని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆర్డీస్ డీ-30 నుంచి ఉండవల్లి, అలంపూర్ చివరి ఆయ కట్టు వరకు కాల్వల్లో సాగునీరు పారక పోవడంతో ఏం చేయాల్లో తెలియక రైతులు లబోది బోమంటున్నారు. ఇప్ప టికైనా అధికారులు స్పందించి ఆర్డీఎస్ కాల్వకు సాగునీరు పారించాలని రైతులు కోరారు.

మానవపాడు ఉండవల్లి మధ్య సాగునీరు లేని ఆర్డీస్ డీ-30 కాల్వ

కొల్లాపూర్‌లో ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

- ఇప్పటికే మూడు విడుతల డబ్బులు ఎగ్గొట్టారు..
- రేవంత్ సర్కారు రైతులను మోసం చేస్తున్నది
- ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే కేటీఆర్‌పై అక్రమ కేసులు
- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- కొల్లాపూర్‌లో బీఆర్ఎస్ నాయకుల ర్యాలీ
- మాగనూర్‌లో నూ ధర్నా

రూ.15 వేలు ఇవ్వాల్సిందే..

కొల్లా పుల్ రూరల్, జనవరి 9: ప్రజా పాలన ప్రభుత్వం రైతుభరోసా కింద రూ.15వేలు ఇవ్వా లని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కొల్లా పుల్ బీఆర్ఎస్ కార్యాలయం నుంచి మాజీ ఎమ్మెల్యే బీరం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాల యానికి భారీ ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరాకు రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రైతు లకు పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ.15వేలు ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి నేడు రూ.12వేలు ఇస్తామనడం సమంజసం కాదని దుయ్య బట్టారు. అనాడు ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి మాట్లా డిన మాటలు కేసీఆర్ ఇస్తే రైతులకు బిచ్చం మేస్తున్నావా మేము వస్తే రూ.15వేలు ఇస్తా మని చెప్పాడన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదవుతున్నా.. ఇంతవరకు రూపాయి ఇవ్వ కుండా కాలయాపన చేస్తూ ఇప్పటికే మూడు విడు తల డబ్బులు ఎగ్గొ ట్టారని విమర్శించారు. నేడు ప్రభుత్వం రైతుభరోసా కింద రూ.12 వేలు ఇస్తా మని యావత్ తెలంగాణ రైతులను మోసం చేసింద న్నారు. ప్రజల దృష్టి మళ్లించడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తుందని ఆరో పించారు. ఎన్ని కేసులు పెట్టుకున్నా భయపడేది లేదని.. తెలంగాణ ప్రజల తర పున ప్రశ్ని స్తూనే ఉంటామన్నారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై ఫార్ములా ఈ రేసులో అక్రమ కేసు పెట్టి బురదజల్లే ప్రయత్నం చేస్తుందని.. రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం యావత్ తెలంగాణ ప్రజా నీకం గమనిస్తుందన్నారు. రాబోయే రోజల్లో ప్రజాపాలన ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పుతారని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు నెర వేర్చలేక ప్రజలను తప్పుదోవ పట్టించడానికి అక్రమ కేసులు పెట్టి బీఆర్ఎస్‌ను బద్నాం చేయ డా నికి మీడియాలో చూపిస్తూ కుట్ర చేస్తునారని ఎద్దేవా చేశారు. కచ్చితంగా మేము రైతుల పక్షాన నిలబ డుతాం.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ రైతుభరోసా కింద రూ.15వేలు ఇచ్చే వరకు పోరా డతామని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెం టీ హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మాగనూరులో బీఆర్ఎస్ నేతల ధర్నా

మాగనూర్, జనవరి 9 : రైతు భరోసా సాయంపై ప్రభుత్వం కొర్రీలు పెట్ట డాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందో ళన చేప ట్టారు. గురు వారం మాగనూరు తాసీల్దార్ కార్యాలయం ఎదుట గంటపాటు ధర్నా నిర్వ హించారు. నిరసన కార్య క్ర మానికి మాగనూరు తోపాటు కృష్ణ మండలాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు వురు మాట్లాడుతూ సీఎం రేవంత్ రైతుల కిచ్చిన హామీ మేరకు ఎకరాకు రూ.15 వేల రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపడితే.. ఇప్పుడున్న కాంగ్రెస్ సర్కారే చేసినట్లు ఫొటోలకు ఫోజులిస్తున్నారని ధ్వజ మెత్తారు. ఈ మధ్యకాలంలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసే పనులన్నీ బీఆర్ఎస్ ప్రభు త్వంలో మంజూ రైవే అని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారం కోసం ఆరు గ్యారెం టీ, 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. రైతులకు రుణమాఫీ చేస్తామని అరకొరగా చేసి చేతు లు దులుపుకొన్నట్లు విమర్శించారు. అనంతరం ట్రైనీ కలెక్టర్ గరిమనరుల, ఇన్‌చార్జి తాసీల్దార్ సురే శ్‌కు విన తిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆ ర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మాగనూరు తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాలమూరులో 'లక్ష్యం-2025' గ్రాండ్ సక్సెస్

డ్యూయల్ డిగ్రీతో ఉజ్వల భవిష్యత్

- కేఎల్ యూనివర్సిటీలో మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇచ్చి ప్రోత్సాహం అందిస్తాం
- కేఎల్ యూనివర్సిటీ ఆల్ ఇండియా అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జే.శ్రీనివాసరావు
- 'నమస్తే తెలంగాణ' ఆధ్వర్యంలో 'ఇంటర్ తర్వాత ఉన్నత విద్యావకాశాలు' అంశంపై అవగాహన సదస్సు

మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనివాసరావు

అవగాహన సదస్సుకు హాజరైన విద్యార్థులు

మహబూ బ్‌న గ్/మ హబూబ్‌న గ్ కలెక్టరేట్, జనవరి 9 : మల్టీ డిసిప్లీనరీ డిగ్రీ (డ్యూయల్ డిగ్రీ)తో విద్యార్థులకు ఉజ్వల భవి ష్యత్ లభిస్తుందని కేఎల్ యూనివర్సిటీ ఆల్ ఇండియా అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జే.శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని రిషి జూనియర్ కళాశాల విద్యార్థులకు గురువారం సాయంత్రం కేఎల్ యూనివర్సిటీ, 'నమస్తే తెలంగాణ-తెలం గాణ టుడే' ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ తర్వాత ఉన్నత విద్యా వకా శాలు అనే అంశంపై 'లక్ష్యం-2025' పేరుతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సద స్సుకు తెలంగాణ కేఎల్ యూని వర్సిటీ అడ్మిషన్స్ మేనేజర్ రాజేశ్, నమస్తే తెలంగాణ మహబూ బ్‌న గ్ బీఎం రాజశేఖర్‌తో కలిసి శ్రీనివాసరావు ముఖ్య అతి థిగా హాజరై మాట్లా డారు. ఇంటర్ పూర్త యిన తర్వాత ఉద్యోగా వకాశాలకు ఎలాంటి ఉన్నత చదువులు, ఎక్కడ చదవాలనే అంశాలను విద్యార్థులకు సవివరంగా తెలిపారు. ఉన్నత చదు వులు, మెరు గైన ఉద్యోగావకా శాలను పొందాలనుకునే విద్యా ర్థులు కే ఎల్ యూనివర్సిటీని ధీమాగా ఎంచుకోవచ్చన్నారు. కేఎల్ యూనివర్సి టీలో మెరిట్ విద్యార్థులకు స్కాలర్ షిప్‌లను అంది స్తూ ప్రోత్స హిస్తున్నట్లు తెలిపారు. కేఎల్ యూనివర్సి టీలో డిగ్రీ (బీటెక్) చదివే విద్యార్థులకు ఒకేసారి రెండు కోర్సులు (డ్యూయెల్ డిగ్రీ) చదివేలా అవకాశాలను కల్పిస్తున్నా మన్నారు. ప్రధానంగా బీటెక్ ఇంజినీరింగ్ విద్యార్థులకు సీఎ స్ఈ బ్రాంచ్ ఒక్కటే ప్రామా ణికం కాదన్నారు. సివిల్ ఇంజినీ రింగ్, ఎలక్ట్రానిక్, మెకానికల్ ఇంజినీరింగ్ చదివే విద్యార్థులు కూడా బీటెక్ ద్వితీయ సంవత్సరంలో కంప్యూ టర్ సైన్స్ ఇంజి నీరింగ్ చదివి ఉన్నత ఉద్యోగాలు పొందే అవకాశాలు మెండుగా ఉంటాయని చెప్పారు. ప్రస్తుతం పెద్దపెద్ద ఇండస్ట్రీలలో మల్టీ డిసిప్లీనరీ డిగ్రీ చదివిన వారికి అవకా శాలు ఎక్కువగా ఉన్నా యన్నారు. జేఈఈలో 95 శాతం పర్సంటేజ్ సాధించిన వారికి కేఎల్ యూనివర్సి టీలో ఉచితంగా సీటును ఇస్తున్నా మన్నారు. కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీకి ప్రతిష్టాత్మక మైన నేషనల్ ఇనిస్టి ట్యూ షనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎ న్ఐ ఆర్ఎఫ్) గుర్తింపు లభిం చిందని, ఎన్ఐఆర్ఎఫ్ కేటగి రీ-1లో జాతీయ స్థాయిలో 22వ ర్యాంక్ పొందడంతో దేశంలోని అతికొద్ది గొప్ప డీమ్డ్ యూనివర్సి టీల్లో ఒక టిగా తమ యూనివర్సిటీ నిలిచిందన్నారు. మామూలు యూనివర్సి టీలకు, డీమ్డ్ యూనివర్సిటీలకు చాలా తేడా ఉంటుందని వివరిం చారు. డీమ్డ్ యూనివర్సిటీలు విద్యార్థు ల్లోని సృజనాత్మకత, ఆవిష్కర ణ శక్తిని వెలు గులోకి తీసుకొస్తా యని తెలిపారు. కేఎల్ యూనివర్సి టీలో విద్యార్థులు చదివితే వారి కలలు సాకారమ వుతాయని, దేశంలోని అత్యున్నత విద్యా ప్రమా ణాలతో విద్యార్థులను తీర్చిదిద్దుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఉన్న త చదువుల కోసం సరైన యూనివర్సి టీని ఎంపిక చేసుకోవాలని సూచిం చారు. ఏం చదవాలన్నది కాకుండా ఎలా చదివామన్నది.. విద్యార్థులకు ఏ కోర్సులో ఇష్ట ముంటుందో.. ఆ కోర్సును చిత్త శుద్ధితో పూర్తి చేస్తే వారు జీవి తంలో రాణించగలరని చెప్పారు. బైపీసీ విద్యార్థులు సైతం ఇంజినీరింగ్ కోర్సులను అభ్య సించే అవకాశముందన్నారు. కేఎల్ యూనివర్సిటీలో చదువుకునేం దుకు 'వి ద్యాలక్ష్మి పోర్టల్' ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు పొందవచ్చని తెలి పారు. మెరిట్ విద్యార్థులకు తమ యూనివర్సి టీలో స్కాలర్ షిప్‌లు ఇస్తున్నామన్నారు. కొత్త మార్పులు, నూతన అవకాశా లు అందిపుచ్చుకోవాలన్నారు. టీసీఎస్ కంపెనీలో మొత్తం 1,800 ఉద్యోగాలకుగానూ కేఎల్‌యూ విద్యార్థులే 617 మంది సాధించారని, ఇది కేఎల్‌యూ విజయమన్నారు. అవ కాశం ఉన్నప్పుడు చాలెం జింగ్ టాస్క్‌లు చేయకపోతే ముందు డుగు వేయకపోతే లక్ష్యం చేరు కోలేరున్నారు. ధైర్యం చేయా లి.. ముందుడుగు వేయాలి.. ప్రతిష్టాత్మకమైన యూనివర్సి టీ ల్లో చేరాలని పిలు పునిచ్చారు. కేఎ ల్‌యూలో 88 శాతం సె ల్ఫ్ లెర్నింగ్, 12 శాతం టీచింగ్ ఉంటుందన్నారు. ఉద్యోగమే పర మావధి.. మంచి ప్లేస్‌మెంట్ వస్తేనే భవి ష్యత్ అనే విషయాన్ని గుర్తించాలని సూచిం చారు. ఈ సదస్సులో రిషి విద్యాలయ డైరెక్టర్ వెంకటయ్య, రిషి విద్యాసంస్థల డీన్ భూపాల్‌రెడ్డి, 'నమస్తే తెలంగాణ' ఉమ్మడి జిల్లా బ్యూరో వెంకటేశ్వర్లు, యాడ్స్ డిప్యూటీ మేనేజర్ విజయ్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

మెమెంటోలు అందుకున్న విద్యార్థులతో యూనివర్సిటీ ప్రతినిధులు, 'నమస్తే' బృందం

లక్కీ డ్రా విజేతలు :

జీ.శృతి, ఎం.శ్రీనివాసులు (వీరికి స్మార్ట్ వాచ్‌ల ప్రదానం)

ప్రతిభ కనబర్చిన విద్యార్థులు :

ఇంటర్మీడియట్‌లో బాలికల విభాగంలో అదితి, మేఘన, యోగిత బాలుర విభాగంలో.. చంద్రకాంత్, ఈశ్వర్, అనాస్, మురళి ఆదిత్. (వీరికి కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ తరపున మోడల్, మొమెంటోలు అందజేశారు.)

జీవిత లక్ష్యాలపై మార్గదర్శనం

ఇంటర్ తర్వాత ఎన్ని రంగాల్లో అవకాశాలు ఉన్నాయనే విషయాలతోపాటు జీవిత లక్ష్య సాధనలో తీసుకోవాల్సిన అనేక రకాలైన అంశాలపై మార్గదర్శనం చేశారు. హైదరాబాద్, విజయవాడ బ్రాంచీల్లోని కేఎల్ యూనివర్సిటీలో తమ విద్యార్థులు సైతం ఉన్నారు. రిషి సైతం అదే తరహాలో 2016లో వేళ్లపై లెక్కించే స్టూడెంట్ సంఖ్యతో ప్రారంభించి ఇప్పుడు 2500కు పైగా విద్యార్థులతో ముందుకు సాగుతుంది. గతేడాది 24 మంది ఎన్ఐటీ, ఐఐటీలో సీట్లు సాధించారు. ఇప్పుడున్న వారిలో సైతం చాలామంది కేఎల్‌యూలో చేరేందుకు ఆతృతతో ఉన్నారు.

- భూపాల్‌రెడ్డి, రిషి విద్యాసంస్థల డీన్

'లక్ష్యం-2025' విద్యార్థులకు ఎంతో ఉపయుక్తం

నమస్తే తెలంగాణ ఆధ్వర్యంలో కేఎల్ యూనివర్సిటీ నిర్వహించిన ఈ సదస్సు ద్వారా ఇంటర్ తర్వాత ఎటువంటి లక్ష్యం ఏర్పర్చుకోవాలి.. జీవితాన్ని ఎలా మలచుకోవాలనే అంశాలపై విద్యార్థులకు దిశా నిర్దేశం చేయడం అభినందనీయం. చాలా విషయాలను తమ విద్యార్థులు తెలుసుకున్నారు. విద్యార్థులు ఈ అవగాహన సదస్సు ద్వారా తాము ఎంపిక చేసుకునే కోర్సుల విషయమై ఒక స్పష్టమైన అవగాహనకు వచ్చారు. కేఎల్ యూనివర్సిటీ క్యాంపస్‌లో రెండేళ్లుగా రిషి విద్యాసంస్థల విద్యార్థులు ప్రవేశాలు పొందారని, ఆ సంఖ్యను మరింత రెట్టింపు చేసేందుకు కేఎల్ యూనివర్సిటీ తగిన ప్రోత్సాహం అందించాలన్నారు. ముఖ్యంగా పాలమూరులో నిరుపేద విద్యార్థులే అధికంగా ఉంటారని, వారికి ఆర్థిక ప్రోత్సాహం అందిస్తూ రాయితీలు కల్పించాలని కోరారు. కేఎల్ యూనివర్సిటీతో నేరుగా సంబంధాలు నమస్తే తెలంగాణ ద్వారా రావడం ఎంతో సంతోషదాయకం.

- వెంకటయ్య, రిషి విద్యా సంస్థల చైర్మన్, మహబూబ్‌నగర్

భవితకు మార్గదర్శనం

కష్టేఫలి.. కష్టపడే వారి వెన్నంటే విజయం ఉంటుంది. అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. నేటి ఆధునిక సమాజంలో ఎన్నో అపారమైన అవకాశాలున్నా.. విద్యార్థులు, తల్లిదండ్రులకు సమకాలీన అంశాలపై స్పష్టమైన అవగాహన లేకపోవడం, సమాచారం తెలియక, వెనుకబాటుతనం కారణంగా చాలామంది అవకాశాలను అందిపుచ్చుకోలేకపోతున్నారు. ఇలాంటి సదస్సులతో విద్యారంగంలో ఆధునిక పోకడలు, అవకాశాలు, వనరులపై అవగాహన వస్తుంది. ఈ సదస్సులు విద్యార్థులకు భవిష్యత్ ప్రణాళికలను తెలియజేస్తుంది.

- రాజశేఖర్, నమస్తే తెలంగాణ బీఎం, మహబూబ్‌నగర్

ఏం చదవాలో తెలిసింది..

మా నాన్న రైతు. ఆయన లక్ష్యసాధనలో భాగంగా నేను కష్టపడి విజయం దిశగా పయనించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నా. నేడు కేఎల్ యూనివర్సిటీ నిర్వహించిన సెమినార్‌తో ఇంటర్ తర్వాత నేను ఏం చదవాలో అనే దానిపై ఒక స్పష్టత వచ్చింది. నేను అత్యధిక ప్యాకేజీ పొందే కంపెనీలో స్థానాన్ని దక్కించుకుంటానని నమ్మకం ఉంది. కేఎల్ యూనివర్సిటీ డైరెక్టర్ సైతం నాకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

- చంద్రకాంత్, విద్యార్థి

భవిష్యత్ లక్ష్యాన్ని రూపొందించుకుంటా

ఇంటర్ తర్వాత ఉన్న అనేక దారులను కలుపుకొని జీ వితంలో ఒక నిర్దేశిత గమ్యా న్ని చేరేందుకు కేఎల్ యూని వర్సిటీ నిర్వాహకులు ఇచ్చి న సెమినార్ ఎంతో నమ్మ కం అనిపించింది. తప్ప కుండా కేఎల్ యూనివర్సిటీ లో చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరేందుకు చక్కటి అవకాశంగా మలుచుకుంటాను. ఈ అవగాహన సదస్సుతో భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకుంటాను.

- వైశాలి, విద్యార్థిని